


సేకరణ-సంపాదకత్వం: కాత్యాయనీ విద్మహే

తెలుగు ఆధునిక సాహిత్యప్రపంచంలో బుచ్చిబాబుగా పసిద్ధులైన శివారాజువెంకట సుబ్బారావు కథా రచయిత, నవలాకర్త, నాటక, నాటికా రచయిత, వ్యాసకర్త, సాహిత్య వివేచనా తత్పరుడు, ఆత్మ కథారచయిత, కవి, చిత్రకారుడు. 1946లో వెలువడిన ఆయన 'చివరకు మిగిలేది' నవలకు తెలుగు నవలా చరిత్రలో ఒక విశిష్టస్థానముంది. ఆయన 60 కథల వరకూ వ్రాశారు. ఆద్యంతాలు - మధ్య రాధ, ఉత్తమ ఇల్లాలు, ఒకే నిద్ర - ఎన్ని కలలు వంటి నాటకాలనూ, శిష్యరక్షిత, ఒమర్ ఖయ్యాం, రాయల కరుణకృత్యం లాంటి నాటికలనూ రాశారు. షేక్ స్పియర్ సాహితీ పరామర్శ చేశారు. ' నా అంతరంగ కథనం' అనే బాల్యజీవితానికి సంబంధించిన ఆత్మకథనూ, 'నన్ను మార్చిన పుస్తకం' అనే తన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన పుస్తక ప్రభావక శక్తి పరిచయాన్నీ రాశారు. బుచ్చిబాబు రచనల్లో ఆయన బహుముఖ సృజనాత్మక సాహిత్య వ్యక్తిత్వాన్ని వెల్లడించేవి ఆయన రాసిన కథలు. కథారచనలో సమకాలిక కథారచయితల కంటే భిన్నంగా తనదైన ధోరణినీ, శైలినీ, కథా శిల్పాన్నీ ఏర్పరచుకున్న రచయిత బుచ్చిబాబు. - ***కేతు విశ్వనాథరెడ్డి (దీపధారులు పుస్తకంలో)***

## బుచ్చిబాబు డైరీలు - సమయం, సందర్భం

**సాంఘిక, ఆర్థిక,** రాజకీయ, వైజ్ఞానిక సాహిత్య కళారంగాలలో చేసిన విశేషకృషివల్ల ప్రసిద్ధికి వచ్చిన వ్యక్తుల జీవితాలను పునర్నిర్మించి తరువాతి తరాలవాళ్ళకందించటానికి ఆయా వ్యక్తులు వ్రాసుకున్న డైరీలను - ఉత్తరాలను మించిన అధికారిక ఆధారాలు వేరేవీలేవు. ముఖ్యంగా సాహిత్య రంగంలో రచయితల వాఙ్మయ జీవిత సూచికలను సిద్ధం చేయటంలో భాగంగా వారి వాఙ్మయ జీవిత విశిష్టతలను వ్యక్తం చేసే డైరీలను - ఉత్తరాలను ప్రచురించటం ప్రయోజనకారిగా వుంటుంది.

డైరీ - దినచర్య రచన. వ్యక్తుల నిత్యజీవిత విషయాలను, కుటుంబ సంబంధాలను, స్నేహ సంబంధాలను, వృత్తిపర విషయాలను మాత్రమే కాక వాళ్ళ అభిరుచులను, అభిప్రాయాలను, కాంక్షలను, ఆంతర్యాలను, అలవాట్లను, ప్రవర్తనారీతులను, ఆశాభంగాలను పట్టి చూపించేది డైరీ. డైరీ వ్రాయటం అంటే వ్యక్తులు తమ అంతరంగాన్ని తామే తమముందు పరిశీలనకు పెట్టుకోవడమన్నమాట. ఏ

దాపరికాలు, భయాలు, వంచనలు లేకుండా అంతరంగాలను విప్పిపరచే వీలుండటం వల్ల డైరీలు చాలావరకు రచయిత అసలైన వ్యక్తిత్వానికి నిలువుటద్దాలుగా ఉంటాయి.

డైరీలు - ఉత్తరాలు ఆ వ్యక్తులకు సంబంధించిన విస్తృత సమాచారాన్నందిస్తాయి. ఈ విస్తృత సమాచారం తత్కాలంలో దానంతట అదిగా సాధించే ప్రయోజనం పెద్దగా వుండకపోవచ్చు. కానీ తరువాత తరువాత ఆ వ్యక్తులను చుట్టుకుని జరిగే పరిశోధనలకు ముడిపదార్థంగా పనిచేస్తూ మార్గదర్శక సూత్రాలను నిర్దేశించగల స్థితిలో వుంటుందనటంలో సందేహంలేదు. ఈ సందర్భంలో డైరీలను - ఉత్తరాలను చెత్తకింద తీసిపారేసిన వాళ్ళున్నప్పటికి అలాంటి వాటి ఆధారంతోనే వర్జీనియావుల్ఫ్ వంటి రచయితలు చక్కని జీవిత చరిత్రలను రూపొందించిన విషయం గమనించవచ్చు.

ఈ క్రమంలో సామాజిక సాహిత్య రంగాలలోని మనుషుల డైరీలకు మరింత ప్రాధాన్యత ఉంది. సమకాలీన సామాజిక రాజకీయాంశాల పట్ల రచయిత ప్రతిస్పందనా స్థాయిని, చైతన్యాన్ని, రచయిత సాహిత్య దృక్పథం రూపొందుతున్న క్రమాన్ని అర్థం చేసుకొనటానికి ఈ విధంగా డైరీలు వల్ల లభించే విస్తృత సమాచారం తోడ్పడుతుంది. అసలు సాహిత్యరంగంలో డైరీలను ఉత్తరాలను సేకరించి అధ్యయనానికి వీలుగా సంపాదించి ప్రచురించటం పాశ్చాత్య భాషాసాహిత్యాలననుసరించి వచ్చిన సంప్రదాయమే. 1857 తరువాత తెలుగు సాహిత్యంలో వచ్చిన నూతన పరిణామం ఫలితమిది. ఈ క్రమంలో గురజాడ అప్పారావుగారి డైరీలు - లేఖలు, కందుకూరి వీరేశలింగం పంతులుగారి డైరీలు - లేఖలు, విశ్వనాథ సత్యనారాయణగారి డైరీలు - లేఖలు ప్రచురించబడ్డాయి. 2007లో మనసు ఫౌండేషన్ ప్రచురించిన 'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' పుస్తకంలో 1935 నుండి 1941 వరకు లభించిన రావిశాస్త్రి డైరీలు చేర్చబడ్డాయి

ఆధునిక కాలంలో తెలుగుభాషా సాహిత్య రంగాలలో డైరీలను - ఉత్తరాలను సంపాదించి, ప్రచురించి అధ్యయనావకాశాలను విస్తృతం చెయ్యాలన్న దృక్పథం రోజురోజుకీ బలపడుతున్నది. ఈనాడు  అటు రచయితలు - ఇటు విమర్శకులు రచయితల డైరీలను, ఉత్తరాలను బయటపెట్టటం ద్వారా ఆయా రచయితల రచనల గురించి కొత్త కొత్త విషయాలను తెలుసుకోవటం ఎట్లా వీలవుతుందో చెప్తున్నారు.

నిజానికి బుచ్చిబాబు డైరీలను 1983 లోనే బుచ్చిబాబు వాఙ్మయ జీవిత సూచికలో భాగంగా అచ్చువేయటం జరిగింది . 1978-1983 మధ్యకాలంలో చివరకు మిగిలేది నవల మీద పిహెచ్‌డి కి పరిశోధన చేస్తూ బుచ్చిబాబు సాహిత్య వ్యక్తిత్వాన్ని దృక్పథాన్ని అర్థం చేసుకొనటానికి ఆయన సమస్త సాహిత్యాన్ని సేకరిస్తూ అధ్యయనం చేస్తున్న ఆరోజుల తపనను తీర్చిన సాహిత్యంలో బుచ్చిబాబు డైరీలు, ఉత్తరాలు ప్రధానమైనవి. బుచ్చిబాబుగారి భార్య శివరాజు సుబ్బలక్ష్మి గారు విశాల హృదయంతో అవి అన్నీ చూడటానికి నాకు అవకాశం ఇచ్చారు.  1980 మేలో వారం రోజులు, జూన్‌లో వారం రోజులు, జులైలో వారం రోజులు - 1981 జులైలో మరో వారం రోజులు హైదరాబాదులో వారింట్లోనే వుండి డైరీల పని చూసుకోవటం జరిగింది. యింకా మిగిలివున్న డైరీలను నాతోపాటు వరంగల్‌కు తీసుకొచ్చుకోవటానికి సుబ్బలక్ష్మిగారంగీకరించటంతో - తెచ్చుకున్న డైరీలపని 1981 సెప్టెంబర్‌లో కొంత, 1982 జనవరిలో మరికొంత చేసుకోగలిగాను. 1982 మార్చిలో మళ్ళీ ఒకసారి హైదరాబాదు వెళ్ళి మూడు రోజులుండి డైరీల పని పూర్తిచేసుకుని వచ్చాను.

బుచ్చిబాబు వ్రాసుకున్న డైరీలు మొత్తం 18 లభించాయి. వాటిలో మొదటిది 1935 సంవత్సరపు డైరీ. ఆ తరువాత నాలుగు సంవత్సరాల డైరీలు లేవు. 1940 సంవత్సరపు డైరీ ఉంది. ఆ తరువాత ఆరు సంవత్సరాల డైరీలు లేవు. మళ్ళీ 1947-48 సంవత్సరపు డైరీలు వున్నాయి. 1949 సంవత్సరపు డైరీలేదు. 1950 డైరీ వుంది. 1951 డైరీ లేదు. 1952 డైరీ ఉన్నది. తరువాత రెండు సంవత్సరాల డైరీలు లేవు. 1955, 1956 సంవత్సరపు డైరీలున్నాయి కానీ 1957 డైరీలేదు. 1958 నుండి 1967 వరకు మొత్తం పది డైరీలు వరుసగా

ఉన్నాయి. దొరికిన మొదటి డైరీ అంతముందునుండే ఆయన డైరీలు వ్రాయటం ప్రారంభించి వుండటానికి వీలుంది. 1967లో మరణించే వరకు ఆయన డైరీ వ్రాశాడు. అయితే మధ్యలో ఆయా సంవత్సరాల డైరీలు దొరకకుండా పోయినవి 15. వీటిని గురించి శ్రీమతి సుబ్బలక్ష్మిగారు కూడా ఏమీ చెప్పలేకపోయారు. ముఖ్యంగా బుచ్చిబాబు నవలా వస్తువును గురించి ఆలోచించే సమయంలోని డైరీలు దొరకక పోవటం వలన ఆ నవల గురించి తెలియవలసిన రచయిత అంతరంగం వెలుగులోకి రాకుండా పోయింది.

దొరికినంతవరకు డైరీలలో కొన్నిరోజులు అసలేమీ వ్రాయబడలేదు. మరికొన్ని రోజులలో ఎత్తివ్రాసి చూపించదగినంత ముఖ్యవిషయాలు కనిపించవు. అలాంటివాటినన్నింటిని వదిలివేయటం జరిగింది. ఆయన దినచర్యలన్నీ కూడా యధాతథంగా ఎత్తివ్రాయలేదు. వాఙ్మయ జీవిత విశేషాలయిన రచనలు చేయటాన్ని గురించిన వివరాలను, వాటికి సంబంధించిన ఆదాయాలను, చేసిన ఉపన్యాసాలను, సమకాలీన సాహిత్యం, సినిమా మొదలైన కళారూపాలను గురించిన అభిప్రాయాలను, సమకాలీన రచయితలతో వున్న సంబంధ బాంధవ్యాలను దృష్టిలో వుంచుకుని బుచ్చిబాబు డైరీలలోని విషయాలను ఎత్తి వ్రాయటం జరిగింది. ఆ మేరకు బుచ్చిబాబు డైరీలు నా దృష్టి కోణం నుండి ,సాహిత్య సాంస్కృతిక ప్రయోజనాల కోణం నుండి కొంత సెన్సార్ అయినవనే చెప్పాలి.

బుచ్చిబాబు డైరీలు 1935 నుండి లభిస్తున్నాయి. అప్పటికి ఆయనకు 20 సంవత్సరాలు. ఇంటర్మీడియట్ చదువు పూర్తయింది. రచయితగా, చిత్రకారుడుగా, నాటక అభిమానిగా సాహిత్య అధ్యయన పరుడుగా ఆయన రూపొందుతున్న కాలం అది. ఆ కాలంలోనే ఆయన దినచర్య రచన ప్రారంభించారు.. ఇంగ్లీష్ భాషా సాహిత్యాల పట్ల ఆయనలో ప్రత్యేక అభినివేశం బలపడుతున్న కాలం కూడా అది. తరువాత ఆయన ఇంగ్లీష్ సబ్జెక్ట్‌తో బియ్యే చెయ్యటమే కాక ఇంగ్లీష్ ఎమ్మే కూడా చేసారు. అందువల్లనే కావచ్చు ఆయన డైరీలు చాలా వరకు ఇంగ్లీష్‌లోనే ఉన్నాయి. వాటిని ఎడిట్ చేస్తూ ఎత్తి రాసుకొంటున్నప్పుడు నేను ఇంగ్లీష్‌లోనే రాసుకొన్నాను. బుచ్చిబాబు చిత్రకారుడు కూడా కనుక డైరీలలో చాలా వాటికి స్వయంగా చిత్రించి వేసుకొన్న కవరు పేజీలు ఉన్నాయి.

ఈ డైరీలు బుచ్చిబాబు లేఖలే కాక ఆయనకు ఇతర సాహిత్యకారులు రాసిన లేఖలుతో సహా 'బుచ్చిబాబు వాఙ్మయ సూచిక' ను రూపొందించి నా సిద్ధాంత వ్యాసం 'చివరకు మిగిలేది:మానసిక సామాజిక స్రవంతి- నవలా విమర్శ' కు అనుబంధంగా ప్రచురించి ఇప్పటికి 32 ఏళ్ళు. 2015(జూన్ 14)-2016 బుచ్చిబాబు శత జయంతి సంవత్సరం. కొత్తతరాన్ని బుచ్చిబాబు సాహిత్య అధ్యయనం వైపు ప్రేరేపించటానికి బుచ్చిబాబు డైరీలు ప్రచురించటం అవసరమని అదెలా ఆచరణ సాధ్యం చెయ్యాలా అని ఆలోచిస్తున్న తరుణంలో 2015 జూన్ 14న అమెరికాలో వీక్షణం నెలవారీ సదస్సులో నేను పాల్గొనటం జరిగింది. కిరణ్‌ప్రభ గారి ఇంట్లో జరిగిన ఆ సదస్సులో బుచ్చిబాబు సాహిత్యం గురించి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఆ సందర్భంలో సాగిన సంభాషణ ఫలితం బుచ్చిబాబు డైరీలను కౌముదిలో సీరియల్‌గా ప్రచురించటానికి కిరణ్‌ప్రభగారు ఇష్టంగా ముందుకు రావటం. కొత్తతరం పాఠకులకు కొత్త పద్ధతిలో బుచ్చిబాబును చేరువ చెయ్యటం మంచిదే కదా అని నేను 'సరే' అన్నాను. ఇంగ్లీష్‌లో ఉన్న డైరీలను తెలుగు చేసి వేద్దామని కూడా ఆయనే అన్నారు. బుచ్చిబాబు డైరీల ప్రచురణకు సమయం సందర్భం ఇలా సమకూడాయి. ఈ నాడు ఇందుకు అవకాశం కల్పించిన కౌముది నిర్వాహకులు కిరణ్‌ప్రభ గారితో పాటు, ఆనాడు ఈ పనిలో ప్రేరణ అయిన బంగోరె (బండిగోపాలరెడ్డి )గారు ఈ పని ఇంత సమగ్రంగా చేయటానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన శివరాజు సుబ్బలక్ష్మి గారు - నాకెప్పుడూ స్మరణీయులు.

- కాత్యాయనీ విద్మహే

(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

## 1952

### జనవరి

3. గాలివాన

9. డెస్క్ కాలెండర్ వృత్తాంతం

10. నేనెవరిని? హంగర్ నాటకం గా చేయబడింది . ఒక ఆందోళన కారుని పాత్రను నేను చేసాను . టి వి కె (టి . విజయకృష్ణ మ్యూజిక్ ప్రోగ్రాం ఎగ్జిక్యుటివ్ )సౌండ్ ఎఫెక్ట్స్ ఇచ్చాడు. 16. ఎన్నికల సెలవ ఉదయం 11 వరకు బాడ్మింటన్. 20. షా పుస్తకం

25. విజయవాడలో కమ్యునిస్టులు ఎన్నుకోబడ్డారు.

26. ఉదయం 6. 45 కు జండా ఎగరవేయడం –వాణీ కుమారి చేత బహుమతి ప్రదానం. ఒక ప్లాస్టిక్ ట్రే వచ్చింది. మామగారు డబ్బుతో వచ్చారు.

27. ద్వారం తదితరుల తో మధ్యాహ్నం భోజనాలు. సాయంత్రం 6 గంటలకు ధార్మిక సదస్సుకు –టి ఎం పి అద్వైత ఫలం మీద–హిగిన్ బాదమ్స్ కు ఉదయం 10 గంటలకు –ప్రపంచ కళా రంగ ఉత్తమ ఖండాలు 32 ఒక పుస్తకానికి . 2/రూ .

30. సాయంత్రం మార్బుల్ పేపర్ తెచ్చి కాలెండర్ లను తీర్చిదిద్దటం. స్వామి సీతారాం గాంధీ పై ఉపన్యాసం ఇచ్చాడు .

### ఫిబ్రవరి

2. 2. 30 కి సాంస్కృతిక సమావేశం – నా ప్రారంభ ఉపన్యాసం– కళా కారుడు అస్తిత్వం లో లేని వస్తువును మినహాయించి తాను అస్తిత్వం లో ఉండనవసరం లేదని నిరూపించాలి. నిరపేక్షమైన మంచి గురించి బాధ పడేవాళ్ళు కళాకారులు మాత్రమే –అనే సూత్రాల చుట్టూ సాగింది . 4. 15 కు మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు వచ్చారు. కబుర్లు చెప్పుకోనటానికి ఇంటికి వచ్చాడు.

3. 11. 30 వరకు బాడ్మింటన్ – సాయంత్రం 5 కు అర్ జి ల ఊరేగింపుకు, మీటింగ్ కు హాజరయ్యాను. గోల్వాల్కర్ ఉపన్యాసం. –చక్కగా నిర్వహించబడిన సభ. జేమ్స్ జాయిస్ ను చదివాను.

4. జేమ్స్ జాయిస్ ను చదవటం

5. హక్స్ లీ రాసిన 'యూరోస్ అండ్ మీన్స్'చదివాను.

6. ఇంకా పేరు పెట్టని చిన్నకథ ఒక పేజి రాసాను. పి బి జి నుండి ఫిలిం ఫెస్టివల్ గురించిన వివరాలతో ఉత్తరం.

10. ఉదయం 6 గంటలకు మద్రాస్ చేరాను. పుండరీకాక్షయ్య తన సోదరుడిని తీసుకొని వెళ్ళటానికి ఎన్ టీ ఆర్ కారులో వచ్చాడు. అతను రాలేదు. నన్ను తీసుకొని వెళ్ళాడు. ఓపెన్ ఎయిర్ థియేటర్ కు సీజన్ టిక్కెట్టు దొరికింది. ఒక్కడినే 'బ్లూబర్డ్' చూడటానికి ఎల్ఫిల్ స్టోన్ వెళ్లాను .Y కారులో తిరిగివచ్చాను. రెండవ షో DANNY KAYA (డన్నీకాయ ) Y స్నేహితుడి తో భోజనం.

11. J –పి బి జి దగ్గర వదిలి వెళ్ళాడు . ఉడ్ లాండ్స్ లో మధ్యాహ్న భోజనం. Mrs dery కోసం ఎల్ఫిల్ స్టోన్. హంగేరియన్ సినిమా. 'Ywkivariso' జపనీస్ ఫిలిం ఓపెన్ ఎయిర్ థియేటర్ లో. J ఆయన కుటుంబం కూడా వచ్చారు. సినిమా బోరు కొట్టింది. పి బి జి దగ్గరకు 10 గంటలకు తిని CTA కు –ఆన్ ది సిసేన్స్ అలేన్స్ –రష్యా సినిమాకు –– ఇంటికి రాత్రి 2 గంటలకు.

12. నైల్ బాయ్ –ఈజిప్ట్ సినిమాకు ఎల్ఫిల్ స్టోన్ కు.

14. కీల్పాక వెళ్లి లక్ష్మిని పిల్లలను చూచి వచ్చాను.

15. మోడరన్ బుక్ సెంటర్ నుండి నాలుగు పుస్తాకాలు– 1. రస్సెల్ న్యూ హోప్ ఫర్ ఎ చేంజింగ్ వరల్డ్ . 2. అప్రిసిఏషన్ లారెన్స్ 3. త్రీ బావెన్ లీవ్స్ 4. రైటర్స్ నోట్ ఆన్ హిస్ ట్రేడ్ –గోపాలం దగ్గరకు వెళ్లాను .CTA కు ఫాల్ అఫ్ బెర్లిన్ చూసాను.

16. మద్రాస్ కు వీడ్కోలు

17. ఉదయం 5. 30 కి చేరాను. సత్తి స్టేషన్ కు వచ్చాడు . 7 గంటలకు ఇంటికి . 8 గంటలకు బాడ్మింటన్ . –11. 30 వరకు ఆట . 4 గంటలకు శ్యామల రావు,మొక్కపాటి వచ్చారు.

18. రస్సెల్ ను చదివాను.

19. కథపై రెండు పేజీలు రాసాను. వెంకట్రామ&కో కి వెళ్లాను.

20. లారెన్స్ ను చదివాను. కథ రెండు పేజీలు రాసాను. మొక్కపాటి తన పుస్తకాలు నాలుగు ఇచ్చాడు. మెయిల్ కు వెళ్ళిపోయాడు.

21. రస్సెల్ ను చదివాను.

23. శివరాత్రి . రస్సెల్ ను చదవటం.

24. కథ మూడు పేజీలు రాసాను. రస్సెల్ ను చదువుతూ ...

25. క్షణం నిశబ్దం మొదలు పెట్టాను.

26. రేడియో నాటకం రాయటం లో బిజీగా ..

## మార్చ్

1. ఎస్ డి క్షణం నిశబ్దం స్క్రిప్ట్ ను ఇష్టపడ్డాడు. నాటకం రికార్డ్ అయింది.
2. పి బి జి గ్రామీణ కార్యక్రమాల సమావేశానికి వచ్చాడు. మూడు పుస్తకాలు తెచ్చాడు. 1)నారోకర్నార్ 2)మాఘం చిన్న కథలు 2 సంపుటాలు – 26/రూ 3)ఏ జబ్ 3/రూ –డబ్బు ఇవ్వలేదు .

3. ఇంకా పేరు పెట్టని కథ రాయటం మొదలు పెట్టాను.

4. నారో కార్నర్ చదివాను. కథ పని.

5. కథ పని

9. మాఘం చదివాను.

14. బాలోర్ ( ballor )పేపర్ పంపాను. ఉజ్వల సందేశం సుభాషిణి కి –

15. ది బర్డ్ అఫ్ పారడైస్ సినిమాకి వెళ్లాను. దక్షణ సముద్ర ద్వీప కథ. ముగింపు బాగా లేదు. ఆలిండియా రేడియో న్యూస్ బులెటన్ పద్మరాజుకు ప్రపంచ కథల పోటీలో 2వ ప్రైజ్ వచ్చినట్లు ప్రకటించింది.

16. కథా బహుమతులు పొందిన వారి గురించి పత్రికా ప్రకటన

17. సాయంత్రమంతా పాత నాటకాన్ని సవరిస్తూ ... చదువుతూ ...

18. నిరంతర త్రయం కథ పూర్తయింది.

22. మొహమాటం మనిషి మహిళా కార్యక్రమం లో ప్రసారమైంది.

25. టి వి కె మద్రాస్ నుండి వచ్చాడు. మాఘమ్స్ థియేటర్ తెచ్చాడు. భార్యకు చెవి పోగులు.

26. ఉగాది . 6 కు పార్టీ . సంగీతం స్థానంను అనుకరిస్తూ పాడాను. 8 గంటలకు ఇంటికి. టెర్రస్ పై రేడియో వింటూ –చాలా ఆనందించాను.

29. థియేటర్ పూర్తి చేసాను.

## ఏప్రిల్

2. తలనొప్పి కారణంగా సెలవు పెట్టాను. మధ్యాహ్నం నిద్ర. చదువుకొనటం. –ఆనందకరమైన రోజు

4. సాయంత్రం షాపింగ్ – ఓటివ్ క్రీమ్,ఈవ్ ఇన్ పారిస్... థియేటర్ పూర్తయింది.

5. జానకి రామ్ కి, అన్నయ్యకి ఉత్తరాలు. ఇంద్రాణి రెహ్మాన్ మిస్ ఇండియా.

6. నూనె రాసుకొని స్నానం. ఎల్లాపెద్ది (జానకి రామ్ మామగారు,ఎల్లాపెద్ది సుబ్రహ్మణ్యం )తో మాటనీ Caged –స్త్రీల జైలు కథ . అబద్ధాలు కథకు ప్రేరణ ఇచ్చింది . ఒకడు తన భార్యను వ్యభిచరించింది అని కాక ఆ విషయం లో అబద్ధం చెప్పిందని చంపటం అందులో కథ .

అతను జైలుకు వెళతాడు. అతను కాదు.నేనే ఖైదీని అనే భావన.

10. ఏలూరు నుండి సుబ్బారావు వచ్చాడు.

12. కొత్త మంత్రివర్గం మద్రాస్ లో ప్రమాణ స్వీకారం. పుండరీకాక్షయ్య మద్రాస్ నుండి వచ్చాడు. రాయలసీమ కోసం వెయ్య దలచుకున్న నాటకాల కోసం థియేటర్ ను ఎంపిక చేయటానికి –

14. సాయంత్రం ఆత్మవంచన నాటకం రిహార్సల్స్ .రాత్రి 8 వరకు.

25. ఎన్ టి రామారావుని, జి . వరలక్ష్మిని పేకేటి ని, ఎమ్మెస్ రామారావు ను కలిసాను. కాఫీ తాగాను. ఆరుగురిని అనుమతించే కాగితంతో తిరిగి వచ్చాను. కరువు రోజులు సినిమాకు సినిమాకు భార్యతో టి వి కె మొదలైన వాళ్ళతో కలిసి –ఎన్ టి ఆర్, వరలక్ష్మి మనిషి మనిషికి తిరిగి నిధి వసూలు చేసారు. ఎమెస్ రామారావు పాడాడు. దారినపోయే దానయ్య – ప్రదర్శన కమల, సరోజిని. శివరామ్, పుండరీ కాక్షయ్యలతో ప్రారంభం అయింది .

26. స్టఫర్డ్ క్రిప్స్ ఉదర సంబంధమైన టిబి తో చనిపోయాడు.

27. రవీంద్ర నాథ్ గుంటూరు నుండి పెద్ద ఫోటో తో వచ్చి నాటకం స్క్రిప్ట్ కోసం అడిగాడు. ప్రయాగ ఉపోద్ఘాతం రాయమని కోరాడు.

28. సుభాషిణి వచ్చింది. ఉజ్వల సందేశం ప్రచురించ బడింది.

## మార్చ్

4. సుబ్బారావు ఏలూరు నుండి వచ్చాడు.

9. రుక్మిణీ నాథ శాస్త్రి మద్రాస్ నుండి వచ్చాడు. రాత్రి సుదీర్ఘ సంభాషణ.

11. దారినపోయే దానయ్య రెండవ సారి ప్రదర్శించ బడింది. నేను హాజరు కాలేదు.

12. సాయంత్రం రుక్మిణీ నాథ శాస్త్రి తో గడిపాను.

13. జరుక్ వెళ్ళాడు.

20. తుఫాను వాతావరణం ప్రారంభం అయింది.

22. తుఫాను వాతావరణం కొనసాగుతున్నది. గుడ్డి సంఘం.

## జూన్

1. జోడ్ జూనియర్ ఎన్సైక్లో పీడియ చదివాను.

4.24/5B కి నివాసం మార్చాం . 'కిన్నెరసాని' తో బిజీ గా 11. ఆర్జిత సెలవు ప్రారంభం.

12. ఎస్ ఆర్ ఆర్ కాలేజికి . ఖగోళ శాస్త్ర పుస్తకాలు తెచ్చుకున్నాను.

14. అతిధులు. నూనె అంటుకొని స్నానం. 20 మందికి పార్టీ 18/రూ

16. నాన్న,అన్నయ్య ,నేను తణుకు బయలుదేరాం.

17. ఆస్తి పంపకాలు.. భాగాల ఒప్పందం రిజిస్టర్ అయింది.

19. మూన్ అండ్ సిక్స్ పెన్సీస్ 4/12 కు వెంకట్రామ &కో నుండి తెచ్చాను. బొందలపాటి కి మరో పదిమందికి ఉత్తరాలు. –నవల మీద అభిప్రాయాలు చెప్పమని ...

23. హైదరాబాద్ కు

25. సాయంత్రం సుందరం కుటుంబం తో నిజాం సాగర్ ,జూ ,గార్డెన్స్ ,గోల్కొండకోట ...

26. సాయంత్రం రైలు కు బయలు దేరాను.

28. ప్రచురణకర్త తో

30. రాత్రి భార్య తో ఓపెన్ ఎయిర్ తోలుబొమ్మలాట కు వెళ్లాను.

## జూలై

5. ప్రచురణ కర్త తో ..

7. సెలవు అయిపోవటం తో ఆఫీసులో చేరాను.

22. అమ్మ తద్దినానికి సెలవు పెట్టాను.

26. రామం పెళ్ళికి హాజరు కావటానికి నాన్న, నేను, భార్య మచిలీ పట్నం బయలుదేరాం.

28. హక్స్ లే 'ఆఫ్టర్ మెనీ ఎ సమ్మర్'(After many a summer )తెచ్చాను. 3/12రూ 12 వరకు పేకాట. 3 గంటలకు బస్సులో బెజవాడకు. 5 గంటలకు చేరాను.

## ఆగస్ట్

7. విశ్వనాథ కోకిలమ్మ పెండ్లి

9. జానకిరామ్ ఆయన భార్య మద్రాస్ నుండి గృహ ప్రవేశానికి వచ్చారు. మహిళా కార్యక్రమం కోసం చిత్ర కళలో సౌందర్యం స్క్రిప్ట్ రాసాను.

10. 11 గంటలవరకు బాడ్మింటన్ . ఎల్లాపెద్ది కొత్త ఇంటికి భోజనానికి.

11. చివరకు మిగిలేది కాపీలు వేలూరి శివరామ శాస్త్రి కి జానకి రామ్ దంపతులకు ఇచ్చి మద్రాస్ కు .

15. ఉదయం 6 గంటలకు జండా వందనానికి. బాడ్మింటన్ ఫైనల్స్ లో పోయింది. వాలీ బాల్ లో గ్లాస్ కప్ చదరంగం లో రన్నర్ గా కప్ బహుమతులుగా పొందాను.

16. ఆంధ్ర ప్రభ మొదటి సంచిక వారపత్రికలో నా అబద్ధాలు కథ వచ్చింది.

17. మూన్ అండ్ సిక్స్ పెన్నీస్ పూర్తి చేసాను.

30. రెండవ ఆట పండోర అండ్ ది ఫ్లైయింగ్ డచ్ మాన్ (Pandora and the flying dutchman)అనుమానం తో భార్యను స్నేహితులను, తనను ప్రేమించిన మరొక ఆమెను చంపిన అతని కథ. ఆసక్తి కరంగానే ఉంది కానీ సంక్లిష్టమైన ఇతివృత్తం.

## సెప్టెంబర్

5. ఎంకి నాటకం ప్రారంభించాను.

7. చదవటం ,పొద్దుపోయేదాకా చదరంగం

8. ఎక్స్ ప్రెస్ పబ్లికేషన్స్ నుండి కథకు 20 రూ చెక్. కాష్ కాలేదు.

9. విశ్రాంతి కోసం – వెంకటేశ్వర రావు జబ్బుపడ్డాడు కనుక ప్రధాన పాత్ర నేను తీసుకున్నాను. సాయంత్రం 6 గంటలకు టి వి కె కృష్ణా బోట్ విషాద వార్త తెచ్చాడు. వేపా కృష్ణ మూర్తి స్పెషల్ ఇంజనీర్, బి కృష్ణమూర్తి ఎలక్ట్రికల్ ఇంజనీర్, వి జె జాన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాదరావు,సీతారామయ్య మొదలైన వాళ్ళు నీళ్ళల్లో కొట్టుకు పోయారు.

12. కృష్ణా నదికి.– హిగిన్ బాదమ్స్ కి సైకిల్ మీద మాఘం ' మిసెస్ క్రడాక్'(Mrs.craddock) 2 రూపాయలకు తెచ్చాను.

19. జరుక్ వచ్చాడు. బ్రిటిష్ రచయిత పిప్ చనిపోయాడు.

20. సాయంత్రం జరుక్ తో చదరంగం

21. జరుక్ వెళ్ళాడు.

22. అడవి బాపి రాజు మద్రాస్ రాయపేట ఆసుపత్రిలో హటాత్తుగా చనిపోయాడు. సంఘం ఇచ్చిన సందేశం చిన్నకథ ప్రసారమైంది.

23. బాపిరాజు మరణ వార్త.

26. సుబ్బులు తో చదరంగం ఆడుతూ ప్రశాంతంగా గడిపాను.

30. రజని రూరల్ అడ్వైజరీ మీటింగ్ కు వచ్చాడు. పొద్దుపోయేదాకా రజని తో కబుర్లు. పర్యవసానం 4 వ అంకం. జరుక్ రిహార్సల్స్ కు వచ్చాడు. రాత్రి ఉండిపోయాడు. పొద్దుపోయేదాకా జరుక్ తో ముచ్చట్లు. రజని మద్రాస్ వెళ్ళిపోయాడు.

# అక్టోబర్

1. జరుక్ తో రామమోహన్ గ్రంధాలయానికి. అడవి బాపిరాజు సంస్మరణ సభ. విశ్వనాధ, డి ఆర్ రావు మాట్లాడారు. 7. 30 కి ఇంటికి. జరుక్ మద్రాస్ వెళ్ళాడు. నవల ఒక కాపీ ఆయనకు ఇచ్చాను.

4. తుర్జెనివ్ ఫాదర్స్ అండ్ సన్స్ తెచ్చాను 2/13రూ. మంచి ఎడిషన్.

7. గోపాలం నుండి నవలను ప్రశంసిస్తూ ఉత్తరం.

13. మామ్స్ మిసెస్ క్రాడాక్ చదవటం ప్రారంభించాను

18. సెలవు. అభ్యంగన స్నానం. సత్తితో షాపింగ్ కి 11రూ ఖర్చు పెట్టి దీపావళి మందులు.

26. Casablanca సినిమా ఉదయపు ఆటకు. సినిమా ఒక కథకు ఐడియా ఇచ్చింది. కాలేజి రోజుల నాటి ఒక మనిషి కోసం ఒక స్త్రీ స్నేహితుడిని ఆరా తీస్తుంటుంది. ఆ మనిషి ఆమె భర్తే అయిఉంటాడు .

# నవంబర్

1. మాం క్రిస్టమస్ హాలిడే తెచ్చాను. 6/6రూ
2. నాన్నకు, మొక్కపాటికి తదితరులకు ఉత్తరాలు
3. ద్వారం నాయుడు 6గంటలకు వచ్చి 7 గంటలకు వెళ్ళాడు. అతని 60వ పుట్టిన రోజు ఒక ల్యాండ్ స్కేప్ ఇచ్చాను .

10. స్ట్రెస్ అండ్ ది మైండ్ తారాపురి వాలా నుండి తెప్పించుకొన్నాను. ధర 3/ పోస్టేజ్ 1/

14. ఎంకి నాటకం రాయటం మొదలు పెట్టాను.

15. ఎంకి నాటకం

16. ఎంకి నాటకం పని కాస్త

22. ఎంకి నాటకం పూర్తయింది. ఉత్తమా ఇల్లాలు అని పేరు పెట్టాను. ముందుమాట రాసి నండూరి ఉపోద్ఘాతం కోసం ఉత్తరం రాసాను. ఒకటి భారతికి ప్రచురణార్ధం వి డి ప్రసాదరావు కు పంపాను.

25. నండూరి నోట్స్ సంతృప్తి కరం గా లేదు. లారెన్స్ జీవితం పూర్తి చేసాను.

# డిసెంబర్

4. బొందల పాటితో రెమ్యునరేషన్ గురించి ఆఫీస్ ఆవరణలో మాట్లాడాను . 6 నవలలు 12 ఇతర పుస్తకాలు ఇచ్చాడు. ఏలూరికి 9 రూపాయలతో బయలు దేరాను. 3. 20 కి రైలు. 6 గంటలకు చేరాను. నండూరి దగ్గర రాత్రి 8 నుండి 12 వరకు నాటకం చదివి వినిపించాను. 2 గంటలకు నిద్ర.

5 . పెమ్మరాజు వెంకట రామారావు దగ్గరకు –(బుచ్చిబాబు చిన తాత మనుమడు )కళ్ళ పరీక్ష 2. 30 వరకు. గ్లాసెస్ బహుమతిగా ఇచ్చాడు .బెజవాడకు 4 గంటలకు.

10. మనియార్డర్ –ఆర్ ఆర్ రావు నుండి. గ్లాసుఅద్దాలు –ఉదయం టివికే లో ఫ్రేమ్ కోసం –

12. 3 గంటలకు అద్దాలు తీసుకున్నాను. విశ్వనాథను, విస్సా అప్పారావు ను కలిసాను.

15. రాత్రి 12. 30 మద్రాస్ లో పొట్టిశ్రీరాములు మరణించాడు. ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా కావాలని 58 రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష పూర్తయింది.

16. శ్రీ రాములు మరణ వార్తలు.

21. బారిష్టర్ పార్వతీశం రెండవ ఎపిసోడ్

22. సాయంత్రం వెంకట్రామా &కో కు మాం నాటకాల సంపుటాలు 3, ఒక సంపుటి 15 షిల్లాంగ్ లు సెట్ 25-4-0కు సంపాదించాను . 4రూ మినహాయింపు ,అంటే 20%డిస్కౌంట్ ,21 రూపాయలకే దొరికింది. మంచి బేరం.

25. సెలవు . బజారుకు.. రామం పెన్ 12/8 కి కొన్నాను.

27. ఏకాదశికి కృష్ణా స్నానం -రావు తో 3 గంటల వరకు ముచ్చట్లు . -చాప్లిన్స్ 9.30.

28. లేడీ ఫ్రెడరిడా పూర్తి చేసాను. సాయంత్రం పొట్టిశ్రీరాములు రోజు పాటించటానికి సత్తితో పార్క్ కు. డాక్టర్ టి వి ఎస్,చలపతిరావు ఎమాని సుబ్రహ్మణ్యం ఉపన్యాసాలు.

డైరీ చివర నెలల వారీగా జమాఖర్చులు రాయబడి ఉన్నాయి. మెమొరాండం 1952 అని ఉన్న రెండవ పేజీలో రచనలకు సంబంధించిన నోట్స్ ఇలా ఉంది :-

- భారతి లో మేడమెట్లు పై సమీక్ష ,జనవరి
- Truth about himself రీ ప్రింట్స్ 20 త్రివేణి నుండి
- ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికలో శ్రీవాత్సవ సమీక్షలో మామ్ స్టోరీ సమీక్షించ బడింది.
- ఉజ్వల సందేశం 9 ఏప్రిల్ 52 సుభాషిణి లో వచ్చింది.
- ఎన్ టి అర్ &నేషనల్ థియేటర్ రాయలసీమ రిలీఫ్ ఫండ్ కోసం ఆంధ్ర దేశమంతటా దారిన పోయే దానయ్య నాటకం ఆడారు . 25ఏప్రిల్ ఉదయం 9. 00 కి దుర్గ కళా మందిర్ లో ప్రదర్శన అని అన్ని తెలుగు వార్తా పత్రికలలో ప్రకటన.
- 2 సంపుటాలు చిన్నకథలు ఫిబ్రవరిలో ప్రచురించబడ్డాయి.
- అడవికాచిన వెన్నెల -మార్చ్
- చివరకు మిగిలేది జూలై 1
- అబద్ధాలు -ఆంధ్ర ప్రదేశ్ వీక్లీలో మొదటి సంచికలో ఆగస్ట్ 15.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments